## ఫెంగ్ షుయి

# నైరుతి దిశలో చెట్లను పెంచకండి

పచ్చదనం అందరికీ ఇష్టమే! పల్లెలు పచ్చదనానికి ప్రతీకలు. కొన్ని చోట్ల పల్లె కన్పించకుండా చుట్టూ చెట్లు కప్పి ఉంటాయి. ఇలాంటి పల్లెల నుంచి పట్టణాలకు, నగరాలకు వచ్చిన వారు తమ ఇళ్ల వద్ద చెట్లను పెంచుతుంటారు. అయితే ఒక్కోసారి ఈ పచ్చటి చెట్లు కూడా చెడు చేస్తాయి.



మనం నివాసం ఉండే ఇంటికి ఎనిమిది దిశలుంటాయి. ఆ ఇంట్లో నివాసం ఉన్న వారిపై ఒక్కో దిశ ఒక్కో ప్రభావాన్ని చూపుతుంది. ఆయా దిశలలో ఉన్న వస్తువులూ, చెట్లు కూడా జీవన వ్యవహారాలపై ప్రభావాన్ని చూపుతాయి. నైరుతి దిశ కుటుంబ సభ్యుల సంబంధ బాంధవ్యాలపైనా, వివాహాలపైన ప్రభావం చూపుతుంది. ఇలాంటి దిశలో ఆకుపచ్చని మొక్కలను గాని, పెద్ద వృక్షాలను గానీ పెంచకూడదు. చెట్టు ఆకుపచ్చగా ఉండాలంటే భూమిలోని శక్తిని స్వీకరించి, స్థలాన్ని ఆక్రమించి ఎదగాలి. అంటే ఫెంగ్‌షుయి ప్రకారం చెట్లు భూమికి ఇబ్బంది కలిగించేవి. ఇంటికి నైరుతి దిశలో ఆకుపచ్చని మొక్కలుంటే, ఇవి భూమిపైన చూపించే చెడు ప్రభావాన్ని ఆ ఇంట్లోని సంబంధం బాంధవ్యాలపై కూడా చూపుతాయి. ఆ ఇంట్లోని పిల్లలకు పెళ్లిళ్లు సకాలంలో కావు. ఏవేవో అవాంతరాలు వస్తుంటాయి. కుటుంబ సభ్యుల మధ్య సరైన అవగాహన ఉండదు. తరచూ మనస్పర్థలు తలెత్తుతుంటాయి. అందువలన ఎవ్వరూ తమ ఇంటి నైరుతి దిశలో చెట్లను పెంచకూడదు. ఒక వేళ ఇప్పటికే పచ్చని చెట్లుంటే వాటిని తొలగించడం మంచిది.

*

వారం వారం 'ఫెంగ్ షుయి' మీకోసం

## 'సరసి' కత

వైశంపాయనుడు పుట్టి పెరిగింది శుద్ధ పల్లెటూరు. ఉద్యోగం సద్యోగం లేక అతగాడు ఆవారాగా తిరిగే రోజుల్లో ఆ వూరి ప్రెసిడెంటు ఉలూకుడు గారు "గోళ్లు గిల్లుకుంటూ ఏం కూర్చుం టావయ్యా, నాతో రా, ప్రపంచం తెలుస్తుంది" అని తన బులెట్ మోటారు సైకిల్ వెనకాల కూర్చోబెట్టుకుని టౌనుకు తీసుకెళ్లేవాడు ప్రతి ఆదివారం.

టౌనులో సాయంత్రం దాకా తనతో తిప్పుకుని, మధ్యలో ఎక్కడో కాసిని టీ నీళ్లో, కాఫీ నీళ్లో పోయించేవాడు. అంతకుమించిన ప్రపంచం గాని, ప్రయోజనం గాని కనిపించలేదు వైశంపాయనుడికి.

ప్రెసిడెంటు గారు పిలిచేరు కదా, అదే గ్రేట్ - అని సంతోషంతో మూడు నాలుగు




# వెర్రి పీనుగ

వారాలు వెళ్లేక వైశంపాయనుడి తల్లి అసలు విషయం కనిపెట్టి చెప్పింది. తర్వాతి వారం నించి ఉలూకుడు గారు ఎప్పుడడిగినా కడుపు నొప్పిగా వుందనో, కాలు బెణికిందనో ఏదో వంక చెప్పి తప్పించుకునేవాడు వైశంపాయనుడు.

తల్లి చెప్పిన రహస్యం ఏమిటంటే - "ఒరేయ్, నువ్వు టౌనుకు వెళ్చొచ్చిన ప్రతీసారీ నీ చొక్కా వెనకాల పట్టిన ఎర్రమట్టి ఉతకలేక చస్తున్నాను. మట్టిరోడ్డు మీద మోటారు సైకిల్ లేపే కంకర దుమ్ము వెనకవైపు తన చొక్కాకి పట్టకుండా వుండటానికి ఎవరో ఒకర్ని కూర్చోబెట్టుకుని తీసుకెడుతున్నాడాయన. అది కనిపెట్టలేక వెర్రి పీనుగులా వెడుతున్నావు నువ్వు" అని.

మర్నాడు ఆదివారం - దుమ్ము లేపుకుంటూ వెడుతున్న ఉలూకుడి గారి బండి, ఆయన వెనకే కూర్చున్న మరో వెర్రి పీనుగ కనిపించాడు వైశంపాయనుడికి.

*

# ప్రేమంటే నమ్మకం లేదు...



'జయం' సినిమా ద్వారా టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన సదాకి ప్రేమంటే నమ్మకం లేదట! "నన్ను చాలా మంది 'నీ బాయ్ ఫ్రెండ్ ఎవరు?' అని అడుగుతుంటారు. కానీ నాకు అలాంటి వాటి మీద నమ్మకం లేదు. షూటింగ్ అయిపోగానే నేరుగా ఇంటికి వెళ్లిపోతాను. పార్టీలకు,పబ్‌ల వెంట తిరగడం అంటే నాకు ఇష్టం ఉండదు. షూటింగ్ అయిన వెంటనే ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో గడపడంలో ఉన్న ఆనందం నాకు మరే విషయంలోనూ కనిపించదు" అని స్పష్టం చేస్తోంది. ఇటీవల అందరూ 'పెళ్లెప్పుడు చేసుకుంటావు? లవ్ మ్యారేజా? అరేంజ్‌డ్ మ్యారేజా?' అంటూ అక్కర్లేని ప్రశ్నలతో నా బుర్ర తింటున్నారు. వారందరికి ఇదే నా సమాధానం అంటూ చెప్పుకొచ్చింది. మరి లవ్ సినిమాల్లో నటించే మాటేమిటి? అని అడిగితే వృత్తి వేరు, జీవితం వేరు అంటూ వేదాంతిలా సమాధానమిస్తోంది. ఇటీవల కోలీవుడ్‌లో ఓ హీరోతో సదా చనువుగా తిరుగుతోందన్న రూమర్ అంతా అబద్ధమంటూ కొట్టిపారేస్తోంది.